క్లుప్తంగా

మద్ది ఆంజనేయస్వామికి విశేష పూజలు



ఆంజనేయస్వామికి లక్ష తమలపాకులతో పూజలు నిర్వహించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి వారికి సోమవారం లక్ష తమలపాకులతో లక్షార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. నిరంతర నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

టైలర్ కుటుంబానికి అండగా..



ఆర్థికసాయాన్ని అందిస్తున్న టైలర్స్ సంఘం నాయకులు

కుక్కునూరు: దెబ్బతిన్న ఓ టైలర్ కుటుంబానికి టైలర్ల సంఘం నాయకులు అండగా నిలిచారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన టైలర్ రవీంద్ర అతని భార్య గత నెలలో గోపాలపురం-దేవరపల్లి బైపాస్ రోడ్డులో బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొంది. ఆ ప్రమాదంలో భార్య మృతి చెందగా రవీంద్రకు రెండు చేతులు విరిగాయి. ఆ టైలర్‌కు టైలర్ రచ్చబండ గ్రూపు రూ.20 వేలు, ఏపీ టైలర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ రూ.13,402, విలియమ్స్, హోవే, గణపతి, రామ టైలర్స్ యూనియన్ రూ.10 వేలు మొత్తం రూ.43,402 ఆర్థిక సాయాన్ని సోమవారం అందించినట్లు కుక్కునూరు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎస్ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో దొడ్డే నాగేశ్వరరావు, నేలటూరి సత్యనారాయణ, తాడిగడప ఆంజనేయరాజు, చెప్పుల మధుబాబు, పెంటే సాహెబ్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఇద్దరు ఎంపిక

కామవరపుకోట: అంతర్జాతీయ తెలుగు మహాసభలకు మండలం నుంచి తాము ఎంపికైనట్లు ప్రముఖ కళాకారులు టీవీఎస్ రాజు, సోషల్ వర్కర్ వీరమల్ల మధు తెలిపారు. జనవరి 5 నుంచి రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభలకు మండలాల వారీగా ఎంపిక నిర్వహించినట్లు వారు చెప్పారు.


విజయగణపతిస్వామి ఆలయ వార్షికోత్సవం



విశేషాలంకరణలో విజయగణపతిస్వామి

బుట్టాయగూడెం: మండలంలోని కుమ్మరిగట్టు వద్ద ఉన్న విజయ గణపతిస్వామి ఆలయ వార్షిక వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, లక్ష్మీగణపతి మండపారాధన కార్యక్రమం, విజయ గణపతి స్వామి, ఉమామహేశ్వర స్వామికి ఏక రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి, లక్షపత్రి పూజ, శాంతి కళ్యాణం, చతుర్వేద స్వస్తి, ఆశీర్వచన పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంచారు. అఖండ అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం సహస్ర జ్యోతిర్లింగార్చన జరిపారు.

శివయ్యకు అభిషేకాలు



శివయ్యకు అభిషేకాలు చేస్తున్న అర్చకుడు

ద్వారకాతిరుమల: క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక తొలి సోమవారం సందర్భంగా శివయ్యకు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించి తరించారు. ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్ల వద్ద మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. సాయంత్రం గంగా, పార్వతీ సమేత శివదేవుడు రావణబ్రహ్మ వాహనంపై క్షేత్ర పురవీదుల్లో ఊరేగారు.

భక్తులతో కిటకిటలాడిన పట్టిసం

పోలవరం రూరల్: అఖండ గోదావరి నది మధ్య పోలవరం మండలంలోని పట్టిసం శివ క్షేత్రం శివ నామస్మరణతో మార్మోగింది. కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్ర పాలకుడైన భావన నారాయణ స్వామిని, ఉప ఆలయాలను దర్శించుకున్నారు. నదిలో లాంచీ ఎక్కి, దిగే ప్రదేశాల్లో క్షేత్రం వద్ద పోలవరం సీఐ కె.విజయబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



జంగారెడ్డిగూడెం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



టి.నరసాపురం: అల్లంచర్లరాజుపాలెంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం



జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న నేతలు



చింతలపూడి: ప్రగడవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి



లింగపాలెం: భోగోలులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన పార్టీ నాయకులు

రాష్ట్రానికి మళ్లీ జగనే కావాలి

కుక్కునూరు: పేద, మధ్య తరగతి ప్రజలకు మంచి జరగాలంటే జగనన్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తొండిపాక సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం, ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలరాజు తొండిపాక సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనకు జగనన్న పాలనకు తేడాను గమనించాలని కోరారు. కుల, మత, వర్గ, రాజకీయ పార్టీల భేదం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఒక్క తొండిపాక సచివాలయ పరిధిలోనే రూ.19 కోట్లు నేరుగా ప్రజల ఖాతాలలోకి సంక్షేమ పథకాల రూపంలో అందాయన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కొని జగనన్న ఇచ్చిన మాటకోసం నిలబడ్డాడన్నారు. నాలుగేళ్ల పాలనలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నిర్వాసితులకు కూడా మొదటి విడత ప్యాకేజీని వచ్చే జనవరిలోగా అందిస్తారన్నారు. జగనన్న మాట ఇచ్చాడంటే చేస్తాడన్నారు. వచ్చే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



కుక్కునూరు: తొండిపాక సచివాలయంలో మాట్లాడుతున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



ద్వారకాతిరుమల: దొరసానిపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గడపగడపకు మన ప్రభుత్వం

బొనగిరి, గుంపెనపల్లి, గణపవరం, ఇబ్రహీంపేట, మిట్టగూడెం, తొండిపాక, బంజరగూడెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాలన ఎలా ఉందని ఆరా తీశారు. జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకోని వాటిని పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, తెలికల గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ సర్వా శ్రీదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగుల రమణారెడ్డి, ఎంపీటీసీ వంకా రమణ, సర్పంచ్‌లు నరేష్, గడ్డం రాజేశ్వరి, ఉప సర్పంచ్‌లు ఎల్లంకి లక్ష్మణ్‌రావు, గాదే సంతోష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో...

జంగారెడ్డిగూడెం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండటం ఎంతో అవసరం అని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న పాలనలో ప్రతి సంక్షేమ పథకం నేరుగా ఇంటికే వస్తోందని, లబ్ధిదారుల ఖాతాల్లో ఆయా పథకాల సొమ్ములు జమ అవుతున్నాయన్నారు. అభివృద్ధి పథకాలను సైతం అంతే పారదర్శకంగా నిర్వహిస్తూ రాష్ట్రాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారన్నారు. భవిష్యత్ తరాలకు దార్శనీకుడిగా నిలుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చాలా అవసరం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైస్ చైర్మన్‌లు కంచర్ల వాసవీ రత్నం, ముప్పిడి అంజి, యూత్ జిల్లా అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, జేసీఎస్ జిల్లా కన్వీనర్ చింతా అనిల్‌కుమార్ గౌడ్, కౌన్సిలర్‌లు సంకు సురేష్, ఉగ్గం ప్రసాద్, కాసర శేషారెడ్డి, తాతకుంట్ల రవికుమార్, చనమాల శ్రీనివాస్, ఎల్.వెంకటేశ్వరరావు, కఠారి సీతారాంబాబు పాల్గొన్నారు.



పోలవరం రూరల్: కొత్తపట్టిసీమలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న పార్టీ నేతలు

అల్లంచర్లరాజుపాలెంలో...

టి.నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చారని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్య నారాయణరాజు అన్నారు. మండలంలోని అల్లంచర్లరాజుపాలెంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జగ్గవరం సహకార సంఘం చైర్మన్ వాసిరెడ్డి మధు, బోళ్ల రంగారావు, కత్తి వెంకటేశ్వరరావు, ముత్యాలరావు, నులకయ్య, ఎంపీడీవో మంగాకుమారి తదితరులు పాల్గొన్నారు.

గురవాయిగూడెంలో...

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారధి, పార్టీ నాయకులు కొయ్య లీలాధరరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన దృశ్యం

జగన్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం

చింతలపూడి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని మండలంలోని ప్రగడవరం సచివాలయం వద్ద సోమవారం నిర్వహించారు. సర్పంచ్ టి భూపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాలుగున్నర ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. సంక్షేమ పథకాల బోర్డును జానకిరెడ్డి ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ విద్యాసాగర్, ఎంపీడీఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పథకాలు

లింగపాలెం: సంక్షేమ పథకాలు పారదర్శకంగా పేదలకు చేరాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి రావాలని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్‌చైర్మన్ దయాల నవీన్‌బాబు అన్నారు. భోగోలులో సర్పంచ్ తాడేపల్లి శాంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను సర్పంచ్ శాంతరావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు ఆవిష్కరించారు. యడవల్లి సర్పంచ్ కె రమేష్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ కె రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు ఇనుగంటి సతీష్, మందలపు నరసింహారావు, పి.రాంబాబు పాల్గొన్నారు.

కొత్త పట్టిసీమలో..

పోలవరం రూరల్: రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. కొత్త పట్టిసీమ గ్రామంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావలంటే.. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఉపసర్పంచ్ రంబ వాసు, గూటాల, కొత్తపట్టిసీమ సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, అడ్డగర్ల సాయిబాబ, జేసీఎస్ మండల కన్వీనర్ మాదేపల్లి సాయిరాం, పార్టీ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, వలవల బాలాజీ, ఏఎంసీ డైరెక్టర్ షేక్ ఫాతిమున్నీసా పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో బుక్‌లెట్ అందజేస్తున్న దృశ్యం

బయ్యనగూడెంలో...

కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామ కన్వీనర్ అల్లం సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పాల్గొని ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు బుక్‌లెట్లు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ తాడిగడప రామకృష్ణ, సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కంభంపాటి బుజ్జిబాబు, ఉప సర్పంచ్ కోరుకొండ లలిత, ఎస్సీ సెల్ కార్యదర్శి దూలపల్లి కాంతారావు జొన్నకూటి పట్టియ తదితరులు పాల్గొన్నారు.

పి.అంకంపాలెంలో...

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత అవసరమో వివరించారు. పార్టీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, నాయకులు మునకాల బాబు, భయ్యా వెంకట్రావు, బొంతు వెంకట్, దాకారపు నాగేశ్వరరావు, మనికే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

ద్వారకాతిరుమల: అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దొరసానిపాడులో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుస్థిర, సంక్షేమ పాలన సాకారమవుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను అడ్డుకోవాలని చూస్తున్న టీడీపీ, జనసేన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తలారి సచివాలయం వద్ద పార్టీ నేతలతో కలసి రాత్రి పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, డీజే రాజు, మానుకొండ రాంబాబు (పండు), బుసనబోయిన వంశీ, మంచెం మోహన్, జేసీఎస్ మండల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు తదితరులున్నారు.

మెరుగైన పాలన చూసి జగనన్నే కావాలంటున్నారు



కామవరపుకోట: జలపవారిగూడెంలో సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

కామవరపుకోట: రాష్ట్ర ప్రజలకు నాలుగేళ్లలో అందించిన మెరుగైన పాలన చూసి ప్రజలంతా మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు అన్నారు. అంకాలంపాడు, జలపావారిగూడెం గ్రామాలలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించి బ్రోచర్లు అందజేశారు. మద్ది ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కీసరి సరిత భాస్కర్‌రెడ్డి, నితిన్ రెడ్డి, సర్పంచ్ చొక్కా స్వర్ణ, ఉప సర్పంచ్ కీసరి శ్రీహరిరెడ్డి, ఎంపీటీసీ గోరీక క్రాంతికుమార్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో 99 శాతం హామీల అమలు



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో నాలుగేళ్లలో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో 7వ సచివాలయం పరిధిలోని 19వ వార్డులో 204వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా పాల్గొని ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నది తమ ప్రభుత్వమేనన్నారు. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. రాష్ట్రానికి సీఎంగా మరోసారి జగన్ కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్‌లు కంచర్ల వాసవి, ముప్పిడి వీరాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, చింత అనిల్‌కుమార్ గౌడ్, చింతలపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కులపై అవగాహన అవసరం



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు

చింతలపూడి: భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థి దశలోనే అవగాహన అవసరమని జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలనా చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, నిర్బంధ విద్యా, ర్యాగింగ్ నిరోధక చట్టం, ట్రాఫిక్ ఉల్లంఘన చట్టాల గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. టీవీలకు, సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పోక్సో చట్టం ద్వారా ఆడపిల్లలపై జరిగే అత్యాచారాలకు కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఇన్‌చార్జ్ సీడీపీఓ లీలాకుమారి మాట్లాడుతూ ఆడపిల్లలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ ఎంపీఎస్ మల్లేశ్వరరావు, పింగుల డేవిడ్ రాజు, మౌనిక, సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ ఆలీ, హెచ్‌ఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

ముగిసిన బాలల హక్కుల వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ – క్రాఫ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.భారతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో ఎస్.బ్యూల పాల్గొని మాట్లాడారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్.రాజేష్ మాట్లాడుతూ బాలికలకు సమస్య ఎదురైతే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు గాని 100 పోలీసు వారికి, లేదా బాలల రక్షణ అధికారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో క్రాఫ్ కోఆర్డినేటర్ ఎస్.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి.అరుణ, డీసీపీయు యూనిట్ కౌన్సిలర్ బాలస్వామి పాల్గొన్నారు .

'స్పందన'కు 22 అర్జీలు

జంగారెడ్డిగూడెం: స్పందనలో అందిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.అద్దయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 22 అర్జీలను స్వీకరించారు. ఆర్డీవో అద్దయ్య మాట్లాడుతూ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం: విలువైన విజ్ఞానం గ్రంథాలయాల్లో దొరుకుతుందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలిచిన విజేతలకు చైర్‌పర్సన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, కౌన్సిలర్ కంచర్ల గీతాకుమారి, గ్రంథాలయాధికారి పి.దుర్గారావు పాల్గొన్నారు.

చింతలపూడి: గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు అన్నారు. సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మిరియాల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెం: విజ్ఞాన భాండాగారాలైన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ కోరారు. లింగపాలెం, ధర్మాజీగూడెం శాఖా గ్రంథాలయాల్లో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశాలు నిర్వహించారు.

మోడల్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా



కళాశాలను పరిశీలిస్తున్న ఎలీజా

కామవరపుకోట: ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. సోమవారం ఆడమిల్లిలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాలకు అనుబంధంగా ఉన్న హాస్టల్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలీజా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యా రంగానికి పెద్ద పీట వేశారన్నారు. కళాశాలలో త్వరలో హాస్టల్ ప్రారంభించడంతోపాటు, రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా కళాశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు, అధ్యాపకులు శ్రీనివాసరావు, ధరావత్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు పరామర్శ

ద్వారకాతిరుమల: దొరసానిపాడులో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త షేక్ రంజానిని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సోమవారం పరామర్శించారు. ముందుగా ఆయన పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు తదితరులతో కలసి బాధితుడి ఇంటికి వెళ్లారు. అక్కడ రంజాని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, మానుకొండ రాంబాబు (పండు) తదితరులున్నారు.

నేడు ఫిష్ ఆంధ్ర భవనం ప్రారంభం

కొయ్యలగూడెం: కొయ్యలగూడెంలోని కన్నాపురం రోడ్డులో నూతనంగా సుమారు రూ.8 లక్షలతో నిర్మించిన ఫిష్ ఆంధ్ర భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభిస్తారు. అనంతరం సరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపీపీ స్కూల్ ప్రారంభిస్తారు. తదుపరి బయ్యనగూడెంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో పాల్గొంటారు.

